క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం

పీలేరు రూరల్ : మండలంలోని వేపులబైలు పంచాయతీ జంగంపల్లె వద్ద పునర్నిర్మాణం చేపడుతున్న అంకాలమ్మ ఆలయానికి పీలేరు పట్టణంకు చెందిన విశ్రాంతి కోర్టు సూపరింటెండెంట్ చింతల మోహన్‌రెడ్డి రూ.1,11,119 విరాళం అందించారు. గురువారం ఆలయ చైర్మన్ భవనం వెంకటరమణారెడ్డి, కార్యదర్శి గయం నాగభూషణంరెడ్డిలకు విరాళాన్ని అందజేశారు.

ఉమెన్ క్రికెట్ జట్టుకు ఎంపిక

వాల్మీకిపురం : అండర్ 19, 15 చిత్తూరు జిల్లా ఉమెన్ క్రికెట్ జట్టుకు ఏసీఏ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సబ్ సెంటర్ వాల్మీకిపురం నుంచి క్రికెట్ క్రీడాకారిణి రుఖ్‌సర్ ఎంపికైనట్లు కోచ్ సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం నుంచి వెంకటగిరిలో జరగనున్న ఏసీఏ సౌత్ జోన్ అండర్ 19 ఉమెన్ వన్‌డే అంతర్ జిల్లా క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారిణి ఎంపిక పట్ల అసోసియేషన్ సభ్యులు, వీసీసీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, క్యాంపు సీనియర్ క్రీడాకారులు శ్రీధర్, షాహెద్, లాల, రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

వాల్మీకిపురం : మండలంలోని గొళ్లపల్లి, దండువారిపల్లి, నాగంవారిపల్లి, పునుగుపల్లి గ్రామాల్లో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్, ఉపసర్పంచ్ కేశవరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకొని, అక్కడికక్కడే పరిష్కరిస్తారని వారు పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు హాజరు కావాలని కోరారు.

ఉద్యోగ మేళా

మదనపల్లె సిటీ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో గురువారం ఐసిఐసి బ్యాంకు ఆధ్వర్యంలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ నిర్వహించిన ఉద్యోగ మేళాలో ఎనిమిది మంది ఎంపికయ్యారు. కాలేజీలో జరిగిన మేళాలో 31 మంది పాల్గొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.22,000 అందజేస్తారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి, జెకెసీ కోఆర్డినేటర్ నమ్రత, అధ్యాపకురాలు మోహనవల్లి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సారా స్వాధీనం

పీలేరు రూరల్ : ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకుని నిందితున్ని అరెస్ట్ చేసినట్లు సెబ్ సీఐ వై. గురుప్రసాద్ తెలిపారు. గురువారం మండలంలోని రామనాయక్ తండా క్రాస్ వద్ద దాడులు నిర్వహించారు. రామనాయక్ తండాకు చెందిన బి.రమణనాయక్ సారా కలిగి ఉండగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో సెబ్ ఎస్ఐ లక్ష్మీనరసయ్య, సిబ్బంది యోగానంద, లోకేష్, సుధాకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

22న వాహనాల వేలం: వివిధ సారా కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 22న శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక సెబ్ కార్యాలయం వద్ద వేలం వేయనున్నట్లు సీఐ గురుప్రసాద్ తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని కోరారు.

చింతపర్తిలో గ్రామసభ

వాల్మీకిపురం : మండలంలోని చింతపర్తి పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ మహిత ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సర్పంచ్ స్వీకరించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు మాట్లాడుతూ సర్పంచ్ పదవీ బాధ్యత చేపట్టినప్పటి నుంచి రూ.48 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ద్వారకనాథరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ మోహన్ రెడ్డి, నాయకులు రమేష్‌బాబు, లక్ష్మీనారాయణరెడ్డి, రామక్రిష్టారెడ్డి, ఫారుఖ్, చెంగల్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

కలికిరి : మండలంలోని చీకటిపల్లికి చెందిన పేద విద్యార్థి మల్లికార్జునరెడ్డి ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. అతడు చదువులో రాణిస్తుండటంతో ఉన్నత చదువుకు కలికిరి వైఎస్సార్‌సీపీ నాయకుడు, సీహెచ్‌సీ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ సతీష్‌రెడ్డి తన వంతు ఆర్థిక సాయంగా రూ.5 వేలు నగదు అందజేశాడు. పేద విద్యార్థుల చదువు, క్రీడాభివృద్ధికి తన వంతు సాయం అందిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భాస్కర్‌రెడ్డి

బి.కొత్తకోట : ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.కొత్తకోట జెడ్పీ బాలుర హైస్కూల్ టీచర్ భాస్కర్‌రెడ్డిని ఎన్నుకొన్నారు. గురువారం రాయచోటిలో జరిగిన ఎస్టీయూ సమావేశంలో జిల్లా కార్యవర్గ ఎన్నికలో తనను ఎన్నుకొన్నారని భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఎన్నికపట్ల పలువురు ఎస్టీయూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రంథాలయాల పూర్వవైభవానికి కృషి

పీలేరు : గ్రంథాలయాలకు పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేస్తామని పీలేరు గ్రంథాలయాధికారి కె.అమరనాథ్ అన్నారు. గురువారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలకడ, కలికిరి గ్రంథాలయాధికారులు విజయ్‌కుమార్, ఇ.అమర్‌నాథ్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సేవలు మరింత చేరువ

ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె : లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యాయని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. గురువారం ఎంపీడీఓ భానుప్రసాద్ అధ్యక్షతన మండలంలోని బసినికొండ గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఎంపీపీ రెడ్డెమ్మ, డీపీఓ, స్పెషల్‌ఆఫీసర్ ధనలక్ష్మి, సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ ముబీనా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు వందశాతం పరిష్కారమయ్యే దిశగా జగనన్న సురక్ష క్యాంప్‌లను ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నందినితాజ్, వైస్‌సర్పంచ్ బావాజాన్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, వెలుగుచంద్ర, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ పోతబోలునాగరాజ, సర్పంచ్ దండుకరుణాకర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

రామసముద్రం : ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీపీ కుసుమకుమారి, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, ఎంపీడీవో నారాయణస్వామి తెలిపారు. రామసముద్రంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్‌గౌడ్, బీసీ మండల కన్వీనర్ తిమ్మయ్య, నాయకులు కృష్ణారెడ్డి, గెవన్న, సుబ్బారెడ్డి, ఉదయశంకర్‌రెడ్డి, తహసీల్దార్ దైవరాజన్, డీటీ శ్రీనివాసులు, ఏఈ మస్తాన్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణప్ప, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పెద్దమండ్యం : అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి, అందజేస్తున్నట్లు జిల్లా మైన్స్ అండ్ జియాలజి అధికారి రవి అన్నారు. మండలంలోని కోటకాడపల్లె గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామ సర్పంచ్ భూదేవి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్‌రావు, ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, ఎంపీటీసీ బోడెం రవితేజ, జేఎస్‌వీ కన్వీనర్ సగినాల కేశవ, మండల జెఎస్‌వి కన్వీనర్ కన్నప్ప రెడ్డెప్పరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఖాదర్‌వలీ, జిల్లా వక్ఫ్‌బోర్డ్ వైస్ చైర్మన్ రషీదా, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కలికిరి : ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష క్యాంప్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి అన్నారు. మండలంలోని కలికిరి–2, పల్లవోలు గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష క్యాంప్‌లు నిర్వహించారు. కార్యక్రమాలలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆఘామొహిద్దీన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, గుట్టపాళెం, పల్లవోలు సర్పంచ్‌లు వెంకటరెడ్డి, బేబి ఆయేషా, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జుబేర్ అహ్మద్, ఎంపీడీఓ గంగయ్య, తహశీల్దారు భాగ్యలత, జేసీఎస్ మండల కన్వీనర్ రెడ్డెప్ప, స్థానిక నాయకులు ఇస్తియాక్ అహ్మద్, జునేద్ అహ్మద్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ములకలచెరువు : మండలంలోని సెంట్రల్‌స్కూల్‌లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ అశ్వని, సర్పంచు వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి పాల్గొన్నారు.



రామసముద్రం: మాట్లాడుతున్న ఎంపీడీవో నారాయణస్వామి



పెద్దమండ్యం : ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న జిల్లా మైన్స్ అండ్ జియాలజి అధికారి రవి



కలికిరి: ధ్రువపత్రం అందజేస్తున్న నల్లారి తిమ్మారెడ్డి

సేవకు సలాం



మంచు కురుస్తున్నా..

ఆమె పేరు జి.సునీత. పంచాలమర్రి వలంటీరుగా పని చేస్తోంది. చలికాలం ఎముకలు కొరికే చలి ఒక వైపు, చిరుజల్లులతో కూడిన వర్షం మరో వైపు.. అయినా లెక్కచేయకుండా ఉదయం 5గంటలకే ఇంటింటికీ వెళ్లి తలుపుతట్టి అవ్వాతాతలకు , వితంతువులకు పెన్షన్ డబ్బు ఇచ్చి వారి ఆశీస్సులు పొందింది. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు, వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించింది. ప్రతి కుటుంబంలోనూ సొంత బిడ్డలా, కుటుంబ సభ్యురాలిగా గుర్తింపు పొందింది. గ్రామ ప్రజలు ఆమెను సొంతింటి ఆడబిడ్డలా ఆదరిస్తున్నారు. కోవిడ్ సమయంలో దాతలు అందించిన కూరగాయలను ప్రాణాలను పణంగా పెట్టి ఇంటింటా పంపిణీ చేసింది.



చలి, మంచు కురుస్తున్నా ఉదయమే పెన్షన్ పంపిణీ చేస్తున్న వలంటీర్ సునీత

– తంబళ్లపల్లె

మా ఇంట ఆడబిడ్డలా ఉంటోంది



వలంటీర్ సునీతమ్మ మా ఇంట ఆడబిడ్డలా ఉంటోంది. నడవలేని, మాట్లాడలేని వృద్ధులకు సకాలంలో ప్రతి నెల 1వ తేదీ రాగానే తలుపు తట్టి పెన్షన్ ఇస్తోంది. మా బతుకుకు భరోసా కల్పిస్తోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనవడిలా మాకు.. కన్నబిడ్డలు చూడకపోయినా వలంటీర్లను నియమించి బతికేందుకు ధైర్యాన్ని ఇచ్చాడు.

- రామసుబ్బమ్మ, పంచాలమర్రి, తంబళ్లపల్లె

తిరుపతికి వెళ్లి పెన్షన్ కానుక



ఆసుపత్రిలో వేలిముద్ర తీసుకుంటున్న వలంటీర్ రాజేశ్వరి

బయోమెట్రిక్ ద్వారా వేలిముద్ర తీసుకుంటున్న ఈమె పేరు రాజేశ్వరి. పెద్దతిప్పసముద్రం మండలంలోని మడుమూరు సచివాలయం పరిధిలో గ్రామ వలంటీర్‌గా పని చేస్తోంది. ఇదే గ్రామానికి చెందిన సరోజమ్మ అనే వితంతు మహిళ అనారోగ్యం కారణంగా తిరుపతిలోని డీబీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. దీంతో సదరు మహిళ అవసరాలను గుర్తించిన వలంటీర్ 170 కిలోటర్ల దూరం వెళ్లి.. ఆసుపత్రిలో మంచంపై పడుకున్న సరోజమ్మ వేలిముద్రలు తీసుకుని వైఎస్సార్ పెన్షన్ కానుక సొమ్ము అందజేసింది. ఇది తన బాధ్యతగా భావిస్తున్నానని వలంటీర్ పేర్కొంది.

– పెద్దతిప్పసముద్రం

పెన్షన్ రాదు అనుకున్న సమయంలో..



పెద్దతిప్పసముద్రం మండలంలోని మడుమూరు గ్రామానికి చెందిన నా పేరు ఉప్పు సరోజమ్మ. నాకు అనారోగ్యంగా ఉంటే తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాను. అక్కడే కొద్ది రోజులు చికిత్స తీసుకోవాల్సి వచ్చింది. ఎప్పటి లాగానే 1వ తేది వచ్చింది. ఆసుపత్రిలో ఇంకా కొన్నాళ్లు ఉండాల్సి ఉంది. ఈ నెల పెన్షన్ రాదులే అనుకున్న సమయంలో మా వలంటీర్ రాజేశ్వరి పెన్షన్ డబ్బులు ఇచ్చేందుకు ఆసుపత్రికి వస్తే నేను నమ్మలేకపోయాను. వలంటీర్లు మమ్మల్ని కుటుంబ సభ్యుల్లా చూసుకుంటున్నారు.

-ఉప్పు సరోజమ్మ, మడుమూరు, పెద్దతిప్పసముద్రం

ప్రతి కుటుంబ అభివృద్ధే లక్ష్యం



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథరెడ్డి

పీలేరు : ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. గురువారం పీలేరు పట్టణంలోని చిత్తూరు రోడ్డు, ఎస్‌కేడీ నగర్ ప్రాంతాల్లో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నా, ప్రభుత్వం నుంచి పథకాలు అందాల్సి ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా ప్రజలు తెచ్చిన సమస్యలు అప్పటికప్పుడే అధికారులకు వివరించి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి.వి. రాకేష్ రెడ్డి, సాంబశివారెడ్డి, ఆనంద్, ఉదయ్‌కుమార్, బాలం నరేంద్రరెడ్డి, కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నాగరాజమ్మ, అరుణ, సపూరా, ప్రభావతమ్మ, రాజలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ మృతికి సంతాపం

పెద్దతిప్పసముద్రం : మండలంలోని పట్టెంవాండ్లపల్లి పంచాయతీ బాగేపల్లికి చెందిన తుంగేటి ఆంజినేయులు (38) అనే వలంటీర్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ, ఎంపీడీవో గిరిధర్ రెడ్డితోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు, తోటి సచివాలయం సిబ్బంది గురువారం మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

మౌలిక సదుపాయాలకు నిధులు

కురబలకోట : గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, పారిశుధ్య పనులకు మండలానికి రూ.60 లక్షల చొప్పున ఉపాధి హామీ నిధులను వినియోగించుకోడానికి అవకాశం కల్పించారని ఎంపీపీ బి.దస్తగిరి తెలిపారు. సర్పంచులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని గ్రామాల్లో మౌలిక వసతులకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

మదనపల్లె సిటీ : స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో గురువారం డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వంచారు. విద్యార్థులు, అధ్యాపకులకు కంటి పరీక్షలు చేశారు. కాలేజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ తరచూ కంటిపరీక్షలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్, ఏఓ చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అరుణ్‌కుమార్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టండి



మహిళా పోలీసులతో మాట్లాడుతున్న సీఐ నాగేంద్ర

కలకడ : గ్రామాలలో శాంతి భద్రతల సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని సీఐ నాగేంద్ర ఆదేశించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండలంలోని అన్ని సచివాలయాల మహిళా పోలీసులకు సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలోని రౌడీ షీటర్ల కదలికలపై నిఘా పెట్టాలని ఆదేశించారు. సారా తయారీ, క్రయ, విక్రయాలపై, పేకాట, కోడిపందేలపై సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. దిశా యాప్, మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ పై అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సిటిస్వామి, పోలీసులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి

మదనపల్లె : కరోనా సమయంలో పని చేసిన 45 రోజులకు సంబంధించి పెండింగ్ జీతాలను చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపాలిటీ ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. కౌన్సిల్ సమావేశం అనంతరం బయటకు వచ్చిన మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్ జింకాచలపతి, కమిషనర్ కే.ప్రమీలకు తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ మాట్లాడుతూ 2020లో డైలీవేజెస్ కార్మికులు పని చేసిన 45 రోజులకు జీతాలు చెల్లిస్తామని ఇచ్చిన హామీ నాలుగు నెలలైనా అమలు చేయకపోవడంపై ప్రశ్నించారు. అలాగే మున్సిపల్ పాఠశాలల్లో పని చేస్తున్న కంటింజెంట్ పార్ట్‌టైం కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కృష్ణప్ప, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి దేవ, నాగరాజు, వరప్రసాద్, వాసు, పృథ్వి, బబ్లూ, రామమూర్తి, రవి, మాధవి, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోప్ స్కిప్పింగ్ క్రీడాకారులకు విరాళం

మదనపల్లె సిటీ : రాష్ట్ర స్థాయి రోప్‌స్కిప్పింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఫోర్డు సంస్థ రూ. 5 వేలు విరాళంగా అందజేశారు. గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో రోప్‌స్కిప్పింగ్‌కు ఎంపికైన క్రీడాకారులకు ఫోర్డు సిబ్బంది శ్రీధర్, రాధారాణిలు డబ్బులను హెచ్‌ఎం సుబ్బారెడ్డికి అందజేశారు. ఈ నెల 28,29 కర్నూలులో జరిగే రాష్ట్ర స్థాయి రోప్‌స్కిప్పింగ్ పోటీల్లో విద్యార్థులు 20 మంది పాల్గొంటారని హెచ్‌ఎం తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫణీంద్ర పాల్గొన్నారు.

22న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు రాక

కేవీపల్లె : ఈ నెల 22న పీలేరుకు విచ్చేయుచున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పర్యటనను జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్.సుధాకర్‌బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా కో–కన్వీనర్ ప్రేమ్‌కుమార్‌మాదిగ అన్నారు. గురువారం స్థానిక కేవీపల్లెలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పీలేరు పట్టణం దర్గా వద్ద శనివారం ఉదయం 11 గంటలకు ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశానికి జాతీయ అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ముల్లంగి చంద్రయ్య, శేషాద్రి, రామచంద్రయ్య, కిన్నెర తిమ్మయ్య, ఎ.అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల పరిశీలన



మాట్లాడుతున్న ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ

మదనపల్లె : ఓటర్ల జాబితా పునఃపరిశీలన కోసం జులై 21 నుంచి అధికారులతో ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ ఎం.ఎస్. మురళీ తెలిపారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల వివరాలను నిశితంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్పెషల్ సమ్మరి రివిజన్ 2024పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీఓ సమావేశమయ్యారు. కార్యక్రమంలో తహసీల్దార్లు మహబూబ్ చాంద్, సీ.ఆర్.మంజుల, ఎన్నికల డీటీలు శాస్త్రి, పద్మనాభం, సీపీఎం శ్రీనివాసులు, టీడీపీ దేవరింటి శ్రీనివాసులు, సుధాకర్, బీజేపీ జర్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాకు సహకరించాలి

తంబళ్లపల్లె: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకంగా నూతన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని రాజకీయపార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి హెచ్ఎన్ ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ సందీప్ కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని తహసీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం జరిగింది. కార్యక్రమంలో తహసీల్దార్లు తంబళ్లపల్లె శ్రీనివాసులు, బి.కొత్తకోట రఫీక్, పెద్దతిప్పసముద్రం విద్యాసాగర్‌రావు, కురబలకోట భీమేశ్వర్‌రావు, ములకలచెరువు సి. శ్రీనివాసులు, పెద్దమండ్యం రాము, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పీలేరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల సర్వేపై వీఆర్‌వోలకు, బీఎల్‌వోలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ధనుంజయులు, ఏఎస్‌వో రామ్మోహన్, వీఆర్వోలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

కురబలకోట : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బీఎల్‌ఓలు, రాజకీయ పక్ష నాయకులతో తహసీల్దారు ఎం.భీమేశ్వరరావు వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. నాయకులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, బి.దస్తగిరి, శివశంకర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ చరిత్రలో రికార్డు

- కౌన్సిల్‌లో రూ.25.40 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం
- అజెండాలోని 76 అంశాలకు 75 ఆమోదం
- అన్ని వార్డులకు ప్రాధాన్యత కల్పించామన్న చైర్‌పర్సన్



ప్రజా సమస్యలపై చైర్‌పర్సన్ మనూజారెడ్డికి వివరిస్తున్న వైస్ చైర్మన్ జింకా చలపతి

మదనపల్లె : మదనపల్లె మున్సిపాలిటీ చరిత్రలో మరో రికార్డు నమోదైంది. గురువారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పట్టణంలోని 35 వార్డుల్లో జనరల్ ఫండ్ నుంచి రూ.25.40 కోట్లతో అభివృద్ధి పనులు చేసేందుకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సాధారణ, అత్యవసర సమావేశంలో భాగంగా ప్రకటించిన అజెండాలోని 76 అంశాల్లో 75కు అంగీకారం తెలిపారు. సమావేశంలో సభాధ్యక్షురాలి హోదాలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 35 వార్డుల్లో ఏడాది పాటు ఎమ్మెల్యే నవాజ్‌బాషా విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను గుర్తించారన్నారు. ఎమ్మెల్యేతో ప్రజలు ప్రస్తావించిన సమస్యలు, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించి పరిష్కారంలో భాగంగా పెద్దమొత్తంలో జనరల్ ఫండ్ నుంచి నిధులను ఖర్చుచేయాలని నిర్ణయించామన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆదేశాలతో అన్ని వార్డులకు సమప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధి పనులు కేటాయించామన్నారు. ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు, అధికారులతో సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వార్డు సచివాలయాల పరిధిలో కమిషనర్ కే.ప్రమీల అధ్యక్షతన క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారిని గుర్తించి, వారికి అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా కౌన్సిలర్లు చొరవ చూపాలన్నారు. ఇప్పటికే పట్టణంలో వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది ద్వారా జగనన్న సురక్ష సర్వే నిర్వహించి టోకెన్లు జారీ చేసి ఇప్పటి వరకు 13,044 సర్వీసులు అందించామన్నారు. అనంతరం ఎజెండాలోని అంశాల ప్రస్తావన సందర్భంగా వైస్‌చైర్మన్ జింకాచలపతి మాట్లాడుతూ మున్సిపాలిటీకి చెందిన ఆంధ్రకేసరి విపణికల్ప మున్సిపల్ కాంప్లెక్స్‌లోని హోటల్ లీజుకు సంబంధించి లీజుదారుడు నష్టం వస్తోందని ఖాళీ చేస్తున్నట్లు సమర్పించిన అర్జీకి సంబంధించి రెవెన్యూ అధికారిని వివరణ కోరారు. లీజుదారుడి కాషన్ డిపాజిట్ మొత్తం కంటే అద్దె బకాయిలు మించిపోతున్నప్పుడు ఎందుకు నిలువరించలేకపోయారని ప్రశ్నించారు. స్టాండింగ్ కౌన్సిల్ ఉన్నప్పుడు వారి సేవలను వినియోగించుకుని బకాయి వసూలుకు ప్రయత్నం చేసి ఉండాల్సిందని సూచించారు. ప్రజారోగ్యశాఖలో ఆప్కాస్ ద్వారా ఒప్పంద ప్రాతిపదికన కార్మికులను నియమించుకునేందుకు ప్రతిపాదించిన అజెండాలోని అంశాన్ని సభ్యులందరూ పరిశీలించాలని కోరడంతో వాయిదా వేస్తున్నట్లు చైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. కరోనాలో ప్రత్యేక పారిశుధ్యపనులకు సంబంధించి అదనంగా తీసుకున్న కార్మికులకు సంబంధించి బకాయివేతనాలు చెల్లించాల్సిందిగా ఆరోవార్డు కౌన్సిలర్ ప్రసాద్‌బాబు సమావేశంలో ప్రస్తావించారు. జగనన్నసురక్ష కార్యక్రమంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వార్డు ప్రజల తరపున సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కౌన్సిలర్ షేక్ కరీముల్లా కౌన్సిల్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నూర్‌ఆజం, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు.

శబ్దాలు చేసే సైలెన్సర్లు అమర్చవద్దు



మెకానిక్‌లతో మాట్లాడుతున్న ఎస్ఐ దిలీప్‌కుమార్

గుర్రంకొండ : ద్విచక్రవాహనాలకు పెద్ద శబ్దాలు చేసే సైలెన్సర్లు అమర్చవద్దని ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో పట్టణంలోని ద్విచక్ర వాహనాల మెకానిక్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది యువకులు తమ ద్విచక్రవాహనాలకు పెద్ద పెద్ద శబ్దాలు చేసే సైలెన్సర్లను ఏర్పాటు చేసుకొని విచ్చలవిడిగా సంచరిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు వదిలిపెట్టే సమయంలో వీరు నానా రకాలుగా విన్యాసాలు చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుళ్లు రమణ, శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.